తేది : **13-02-2021**

# <u>పత్రికా ప్రకటన</u>

# <u>ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ సెట్ - 2020</u>

## ANUPGCET-2020 చివరి దశ కౌన్సిలింగ్ షెడ్యూల్ వివరములు:

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ కళాశాలలు మరియు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం విశ్వవిద్యాలయం, ఒంగోలులోని మిగిలి ఉన్న సీట్లకు సంబంధించిన చివరి దశ కౌన్సిలింగ్ ప్రక్రియను విశ్వవిద్యాలయ కౌన్సిలింగ్ సెంటర్, ఏ.ఎన్.యు. నందు ఫిబ్రవరి 15వ తేదిన నిర్వహించబడును. సైన్స్ కోర్సులు & యమ్.పి.ఈడి. కోర్సులో సీటు పొందగోరు అభ్యర్థులు ఉదయం 10.30 గంటల నుండి 11గంటల లోపు రిపోర్ట్ చేయవలెను (గమనిక-సైన్సు కోర్సులలో అతికొద్ది సీట్లు మాత్రమే కలవు). అదేవిధంగా ఆర్ట్స్ కోర్సులలో సీటు పొందగోరు అభ్యర్థులు మధ్యాహ్నం 2 గంటల నుండి 2.30 గంటలలోపు రిపోర్ట్ చేయవలెను. రిపోర్ట్ చేసిన వారికి మాత్రమే కౌన్సిలింగ్ నిర్వహించబడును. **ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో మెరిట్ ర్యాంకును అనుసరించి సీటు అలాట్‌మెంట్ జరుగుతుంది. ఈ దశలో సీటు పొందిన విద్యార్థులకు ఎట్టి పరిస్థితులలో కూడా సీటు క్యాన్సిల్ చేయబడదు.**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి ANUPGCET-2020 కౌన్సిలింగ్ ద్వారా విశ్వవిద్యాలయ కళాశాలలు / ప్రభుత్వ పీజీ కళాశాలల్లో సీటు పొందిన విద్యార్థులు మాత్రమే అర్హులు.**

ర్యాంకు ఉండి ఇంతకుముందే సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కి హాజరైన / సీటు పొందిన అభ్యర్థులు వారి యొక్క రిసిప్ట్ ఆఫ్ సర్టిఫికేట్ కాపీతో హాజరుకావలెను. ర్యాంకు ఉండి సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కి హాజరవ్వని అభ్యర్థులు వారి యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు రెండు జిరాక్స్ కాపీలతో హాజరుకావలెను.

**ప్రవేశ పరీక్ష రాయని (NON-CET) అభ్యర్థులకు స్పాట్ అడ్మిషన్స్ ప్రక్రియ:** ఏ విభాగంలోనైనా సీటు ఉండి **ANUPGCET-2020** ర్యాంకర్స్ లేని పక్షములో మాత్రమే వీరికి సీటు ఇవ్వబడుతుంది. ప్రవేశ పరీక్ష రాయని అభ్యర్థులు ఎవరైనా ఉన్నట్లయితే వారు ధరఖాస్తు పత్రము (ధరఖాస్తు ఖరీదు + కౌన్సిలింగ్ ప్రాసెసింగ్ రుసుము రూ.2,300/- ఓసి/బిసి అభ్యర్థులకు, రూ.1,600/- ఎస్.సి./ఎస్.టి. అభ్యర్థులకు), అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు రెండు జిరాక్స్ కాపీలు మరియు ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో హాజరైనట్లయితే వారి యొక్క విద్యార్హత ప్రకారం మరియు డిగ్రీలో వారి యొక్క పర్సంటేజ్ మెరిట్ ప్రకారం ఈ స్పాట్ అడ్మిషన్ ప్రక్రియలో సీటు కేటాయించ బడుతుంది. **ప్రొవిజినల్ సర్టిఫికేట్ & ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ లేనిచో సీటు ఇవ్వబడదు. ఈ అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తించదు. సీటు పొందిన అభ్యర్థులు చెల్లించవలసిన కోర్సు ఫీజు మొత్తాన్ని ఆన్‌లైన్‌లో వెంటనే చెల్లించవలెను.**

ఈ కౌన్సిలింగ్ ప్రక్రియకు హాజరయ్యే అభ్యర్థులు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ కళాశాలలు, ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం విశ్వవిద్యాలయం, ఒంగోలులలో ఉన్న ఖాళీ సీట్ల వివరములు రేపు వెబ్‌సైట్ (<u>www.anudoa.in</u>) నందు చూసుకోవలెనని కోరడమైనది.

ఇంతకుముందే జరిగిన కౌన్సిలింగ్ ప్రక్రియలో సీటు పొందిన విద్యార్థులు ఇప్పుడు మరొక కోర్సుకు / కళాశాలకు స్లైడింగ్ / బదిలీ కావాలనుకుంటే రూ.300/- మొదటిసారి, రూ.500/- రెండవసారి స్లైడింగ్ ఫీజు చెల్లించవలెను.

గమనిక: యమ్.ఈడి. కోర్సుకు సంబంధించిన కౌన్సిలింగ్ షెడ్యూల్ త్వరలో తెలియజేయబడుతుంది.

ఇతర వివరములకు అడ్మిషన్స్ కార్యాలయ నంబర్లు 0863-2346138 / 171, 9440258811/22 లేదా ఈ మెయిల్ ఐడి : diranuadmissions@gmail.com సంప్రదించవలెను. Visit <u>www.anudoa.in</u>

**సం/-**

**డైరక్టర్**

**డి.ఓ.ఏ., ఏ.ఎన్.యు.**